మి నీ క ధ

# మరో పెళ్లి కథ

కె. వి. ఎల్. నరసింహశాస్త్రి

ఎత్తయిన అరుగుమీదు చుట్టూతా ఉన్న టేబుల్ వెనక కూర్చుని వున్నాడాయన.

పైన పంకా తిరుగుతున్నా మొఖమంతా చెమట! పొలాలూ, స్థలాలూ, వాటి క్రయ విక్రయాలూ, ఆయన సమ్మతి ముద్రతోనే ఖరారు అవుతాయి. అంతేకాదు, పెద్దవాళ్ళ నెదిరించినవాళ్ళు, ఆర్భాటాలూ యిష్టంలేనివాళ్ళు అక్కడే ఒకటౌతారు. ఈయన వాళ్ళ పెళ్ళికి సమ్మతి ముద్ర వేస్తాడు.

ఇప్పుడు ఆయన ఎదురుగా ఓ అమ్మాయి, ఓ అబ్బాయి నిలబడి వున్నారు. వాళ్ళ వెనగ్గా ఓ అరడజనుమంది యువతీ యువకులున్నారు. వాళ్ళ చేతుల్లో దండలున్నాయి.

ఆ అమ్మాయి ముఖంలో ఏదో ఆందోళన! కళ్ళల్లో ఏదో పట్టుదల!

అవును మరి, తను ప్రేమించిన ఆ అబ్బాయిని పెళ్ళి చేసుకుంటానంటే తండ్రి ఏమన్నాడు? వీల్లేదన్నాడు. వర్ణసంకరం కావటం ఒప్పుకోనన్నాడు. కంఠంలో ప్రాణం ఉండగా జరగదన్నాడు. ఎవర్నో తెస్తానన్నాడు. ఎంతో ఆస్తి అన్నాడు. తనకి ఐశ్వర్యమా కావాల్సింది? కాదు. మనసు నర్పించిన వాడితో పెళ్ళి!....

అసలు తన తండ్రి యెన్నో వర్ణాంతర వివాహాలకు పెద్దగా వ్యవహరించాడు. వాళ్ళు ఏర్పాటు చేసిన విందుల్లో పాల్గొని ఉపన్యాసాలు దంచాడు. ఇలాంటివెన్నో జరిగితే గాని జాతి జాగృతం కాదన్నాడు.

మరి తన కూతురు?

ఊహూఁ.

అందుకే తెగించింది. ఇరవై రెండేళ్ళ తను, కోరినవాడిని పెళ్ళి చేసుకోవటానికి ఏ న్యాయస్థానమూ అడ్డు చెప్పదు. ఏ రిజిస్ట్రారుకీ రూల్సు అడ్డం రావు.

పైన సర్కారువారి ముద్రగల కాగితాల మీద రొటీన్‌గా యేదో రాసేసి, గుమాస్తా ఆయనముందు పెట్టాడు. అదేదో ముఖ్యమైన ప్రభుత్వ తాఖీదులా అక్షరం పొల్లుపోకుండా చదివాడు. మళ్ళీ చదివాడు. మళ్ళీ....

తలెత్తాడాయన.

"ఉభయులకీ యిష్టమేనా....?" అని అడిగాడు.

వాళ్ళు తల ఊపారు.

సంతకాలు యెక్కడ పెట్టాలో గుమాస్తా చూపాడు.

ఎంలో ఆనందంగా సంతకాలు పెట్టారు వాళ్ళు. వెనకాల ఉన్న యువతీ యువకులు సాక్షి సంతకాలు పెట్టారు. ఒకరికొకరు దండలు వేసుకున్నారు.


ఎంతో ప్రేమగా తన ప్రియుడివైపు చూసింది ఆ అమ్మాయి. ఆ చూపులో వారికే తప్ప యెవరికీ అర్థంగాని యెన్నెన్నో మధుర భావాలు! తను గెలిచింది!!

ఏనాడో మనస్సుల్లో ఒక్కటైపోయినవాళ్లు, ఈనాడు ప్రభుత్వ సహాయంతో, లోకం దృష్టిలో ఒక్కటైపోయారు.

ఆయనకు కృతజ్ఞతలు చెప్పి, ఫ్యాన్‌కి మామూలు ఇచ్చి వాళ్ళంతా వెళ్ళిపోయారు.

ఆయన యెన్నో జంటల్ని కలిపాడు. వాళ్ళల్లో కనిపించే పట్టుదల, ప్రేమ, అనురాగం....అన్నీ చూశాడు.

రుమాలతో చెమట తుడుచుకుంటూ కళ్ళొత్తుకున్నాడు—అవును మరి, కాళ్ళు కడగటాలు, కాశీకి వెళ్ళొద్దనటాలు, విందులు, కట్నాలు....ఇవేవీ లేకుండా కూతురు పెళ్ళి చేశాడాయె!! □



# గొప్ప

దాసరి సుబ్బారావు

వెంకట్రామయ్యగారు-గొప్పవారని అందరూ అంటారు ఆస్థి విషయికంగా. అందుకే ఆయన యింట్లో అడుగు పెట్టేటపుడు కొంచెం యిబ్బందిగా అనిపిస్తుంది. కాని వాళ్ళ వూరు వెళ్ళినపుడు ఆయనను కలుసుకోలేదంటే ఆయనకు నేను నిర్లక్ష్యం చేశానన్న అభిప్రాయం కలగొచ్చు. ఒకసారి కనిపిస్తే యీ గొడవలన్నీ వుండవుగదాని కలుసుకొంటూనే వుంటాను. వెళ్ళిన దగ్గర్నుంచీ ఏదో ఒక విషయం—స్వంతాన్ని గురించి—మోకాలు కదలలేదనో, అలా కదలక పోవటాన్ని గురించిన ప్రత్యేకత గురించో మాట్లాడటం పట్ల తనకున్న అసహ్యాన్ని గురించో ఎదుటివాడిలోని ప్రత్యేకతల్ని గురించి పట్టించుకోని వాళ్ళను గురించో, అమెరికాలోని తన అబ్బాయి గురించో — మాట్లాడతారు, బహుశ నేను ఒప్పుకొనే లక్షణం ఉన్నవాడిననే ధీమా కొద్దీ కాబోలు. ఇబ్బంది అన్న నా మాటకు యీసరికి అర్థం మీకు బోధపడి వుండవచ్చు. అక్కడకు వెళితే నాకు జరిగే మర్యాదలు రకరకాలైన భావాలు కలిగిస్తాయి. ఎంతో త్యాగంచేస్తేగాని నా యింట్లో నేను ఇంకొకరికి అటువంటి మర్యాదలు జరపలేను. ఖరీదైన ఆ పింగాణీ పళ్ళాలేమీ, కప్పులేమీ, చెంచాలేమీ. అటువంటప్పుడే నాకు నేను పేద వాణ్ణయినందుకు మనసులో బాధ కలుగు

తుంది. మర్యాదలు జరపలేను: సరే పోలిక అనేది మహా చెడు విషయమని నాకు తెలుసు. కాని మనిషి మనసుకు దాని ఆలోచనలు లేకుండా పోవు. రకరకాల సందర్భాల్లో అది ప్రవర్తించే తీరును గురించి ఎంతవరకు చెప్ప గలం? వెంకట్రామయ్యగారి మర్యాదలందుకునేపుడు మొహమాటంలో మునిగి వున్నప్పటికీ నాలో వున్న ఆలోచనలు నిక్కచ్చిగా చెప్పేస్తే మీకు ఆశ్చర్యం కలగవచ్చు. ఆయన యీ మర్యాదలన్నీ చేయటం తన గొప్పతనాన్ని ప్రదర్శించుకోవటానికే నేమో: నా వంటి వాళ్ళు ఏదో వూహించుకొంటూ వాళ్ళకి మర్యాద యివ్వకపోతే అటువంటి వాళ్ళు (అంటే కేవలం డబ్బు వున్నవాళ్ళు) నిజానికి గొప్పవాళ్ళేం కాదు: ఏదో ఆయనకు వున్నది కనుక యిలా నిరాయాసంగా టీ, టిఫెన్లు లాటివి యిచ్చెయ్యగలరు. ఇటువంటి డాంబికాలు పోయే ప్రయత్నంచేసి నా లాటి వాళ్ళు కుంగిపోకూడదు. ఇంత అనుకున్నా మళ్ళీ ఆయనద్వారా పొందిన అ టీ టిఫెన్లలో ఆయన హృదయంకూడా కలిసివుందేమోనన్న ఆలోచన నాకే తెలియకుండా కళ్ళ నీళ్ళ పర్యంతం చేస్తుంది. ఆయన్ను దగ్గరగా ఆలోచించుకోవటానికి ప్రయత్నం చేస్తాను. మళ్ళీ, మళ్ళీ, ఎంత యిబ్బంది పొందవలసివచ్చినా కలుస్తూనే వుంటాను. ఫలానా అంతాయనతో పరిచయముందని చెప్పుకోవాలన్న ఉబలాటం కూడా నాలో వుందనే అనుకొంటున్నాను. ఆయన తన ప్రత్యేక విషయాలను గురించి చెప్పటం ఆపరు. నేను తలకాయలాంటిది వూపటం ఆపను. సంఘ మర్యాద కాబోలు. నిజానికి యీ రకమైన గొప్పవాళ్ళంతా తమను గురించి చెప్పుకుంటూనే ఉంటారు కాబోలు. స్వంతాన్ని గురించి చెప్పి, ఎదుటివాడితో ఎంత ఎక్కువగా అవుననిపించ గలిగితే అంత గొప్ప క్రింద లెక్కేమో:


వెంకట్రామయ్యగారు మాట్లాడుతూనే వున్నారు. నాకు విసగటగానే వుంది. ఒకసారి ఆయనను ఎదిరించి, అలా యింక పట్టించుకోకుండా వెళ్లిపోగలిగితే బాగుండును గదా: కాని ఆయనను, ఆయన డబ్బును నేను తేలికచేసిన నాడు, నన్నూ, నా డబ్బులేని తేలికతనాన్ని ఆయన నలుగుర్లో బరువుగా ప్రచారంచేయ గలరు. అందుకే లోకంలో సర్దుకుపోతే ఏం పోయె? ప్రశాంతంగా నవ్వుతున్నట్లుగా కనిపిస్తున్న ఆయన మీసాలు నేను ఆయనను గురించి యిలా ఆలోచిస్తున్నా ననుకొంటే ఏమవుతాయో? ఆయన బహుశా కోతిలాగ చిందులు వేస్తారు. లేదా పెంకులెగిరిపోయేలాగ గట్టిగా అరచి, పొమ్మంటారు.

వెంకట్రామయ్యగారిది పెంకుటిల్లే. అంత ఆస్తిపరుడంటారు గదా పెంకుటింట్లో ఆయన ఎందుకుంటారు? పెద్ద మేడ ఒకటి ఎందుకుండ గూడదు? బహుశా ఆయన అందరూ అనుకునేంత ఆస్థిపరుడు కాదేమో. ఆయనకొక మేడ కూడా వుంటే నాకీ క్షణంలో యిలా గుబులుగా, బాధగా వుండేది కాదు. లేక నిరాడంబరత్వమేమో. అయితేనేం యింటి నిండా ఆశ్చర్యం కలిగించే ఎన్నెన్నో వస్తువులుంటాయి. ఎక్కువగా అమెరికాదేశానివిట. ఒక్కోసారి ఆ పెంకుటిల్లు కూడా నాకు ఒక పెద్ద మేడకంటె ఎక్కువగా కనిపిస్తుంది. అదో రకమైన గంభీరత. ప్రస్ఫుటంగా (నాకనిపించే) వెలితిలేనితనం.

అకస్మాత్తుగా వెంకట్రామయ్యగారు యిళ్ళను గురించి బృహదున్నత ఉపన్యాసం మొదలుపెట్టారు: "ఇల్లు యిరకాటం, ఆలి మర్కటం కావాలన్నారు పెద్దలు. ఇల్లు కట్టి చూడు, పెళ్ళిచేసి చూడు అనికూడా అన్నారు. ఎక్కడో అమెరికాలో కూర్చుని మా వాడు 'యిల్లు కట్టించండి' అని ఒక యింజనీరు గీసిన పటం పంపాడు. అంతటితో 'సరా:? ఈ చుట్టుప్రక్కల అటువంటిది ఉండగూడదని మా వాడి పంతం. (కొద్దిగా చిరునవ్వు) దానికేమో రంగులు వెయ్యటానికి అయిదువేల రూపాయలు ఖర్చు తేల్చారు ఎంత పొదుపుగా ఉందామన్నా; సరే. తతంగమంతా కానిచ్చి చివరలో కక్కుర్తి పడటమెందుకు లెమ్మని








వూరుకున్నా. అయిదువేలతో పది సంసారాలు గడిపే భారతదేశంలో—నా కయితే యిష్టం లేదు. కాని రాత అలా వున్నపుడు ఏం చెయ్యగలం? ఒకసారి చూస్తారా? రండి దగ్గరే, వెళదాం," వెంకట్రామయ్యగారు భుజంమీద కండువా వేసుకొని బయల్దేరారు: నేనూ వెంట పడ్డాను.

కక్కుర్తిలో ఒక మేడ. కానీ అమెరికా యింజనీరు. ఆయనకు మేడ వుంటే వుండనివ్వండి. నన్ను చూడమని ప్రాణం తీయడమెందుకు? ఈ యిల్లు చాలలేదు కాబోలు అయ్యగారికి. మేడలో ఎలా వుండగలడో? నవ్వొస్తుంది. నాకూ ఒక మేడ వుంటే? ఎలా వస్తుంది? ఛ ఛ. వెధవ బ్రతుకు. వెంకట్రామయ్యగారి భవనం చేరుకున్నాం. నన్ను మర్యాదగా ఆ భవనం చూపించటానికి స్వయంగా ఆయన తీసుకొచ్చారు: నాలో కొద్దిగా గర్వం మెదిలింది.

బయటనుంచీ పైపైకి కనిపిస్తున్న బ్రహ్మాండమైన మేడ. గేటులోంచి లోపలికి వెళ్ళగానే కనిపించే పెరుగుతున్న అశోక మొక్కలకెదురుగా లోపల యింకెంత గొప్పగా వుంటుందో ననిపించే మేడ. రంగులు కూడా పూర్తయ్యాక యింకెంత గొప్పగా వుంటుందో ననిపించే లోపలి భాగం. అంతా తిప్పారు, యింటి బయటా, లోపలా. నాలోని ఆలోచనలు ఆగిపోయి, ఆశ్చర్యం పెరిగిపో సాగింది. "ఎలా వుంది?" అకస్మాత్తుగా వినిపించిన ప్రశ్న. గర్వంగా నవ్వుతున్న వెంకట్రామయ్యగారి రూపం. నాకు సిగ్గేసింది. సమాధానం చెప్పటానికి మొహమాటంలో మాటలు దొరకలేదు.

"బాగుంది" అనేసి వూరుకొన్నాను. ఆ మాటలకి ఆయన తేలికగా అనిపించి బాధ పడతారేమోనని భయంవేసింది గానీ, ఆయన నవ్వుతూనే వుండేసరికి తిరిగి సర్దుకోగలిగాను.

"ఎంత ఖర్చయ్యిందండీ" ఉండబట్టలేక, నా భయాన్ని ఉపశమింప జెసుకోవటానికి, ఆయన గొప్పతనం గ్రహించానన్న ఉద్దేశ్యం ఆయనలో కలగటానికి, అడిగేశాను. "మూడు లక్షలయ్యిందండీ. అంత కర్చవుతుందనుకొంటే మొదలెట్టేవాణ్నిగాను. కర్చుమీద కర్చు. అంతులేదు. నేను గనక ఎలాగో సర్దుకురాగలిగాను గానీ ఇంకొకడూ, ఇంకోడూ అయితే యింకేముంది," ఇంటికేసి చూసుకుంటూ, వెంకట్రామయ్య.

"నిజంగానే దేనికైనా డబ్బు కావాలి. నే చూసినంతలో యిటువంటి బిల్డింగు యింత వరకూ యీ చుట్టుపక్కల ఎక్కడా లేదండీ. చాలా బాగుంది. చాలాకాలం ఉంటుంది" నేను, గబగబా.

ఆయన కళ్ళలో మెరుపులు. నాకు అసంతృప్తి. ఎలాగైతేనేం యింకా యింకా పొగట్టం అసాధ్యమైన పరిస్థితిలో సెలవు పుచ్చుకుని నా వూరు బయలుదేరాను.

ఇంటికి చేరగానే యింటి చుట్టూ గబ గబా తిరిగేశాను. ప్రహరీ గోడల స్థానే వెదురు కంపదడులు, కప్పుమీద తాటాకు కప్పించటానికయ్యే ఖర్చూ, ఊగుళ్ళాడే తలుపులూ, కానీ ఏం చెయ్యాలన్నది ప్రశ్న. ప్రశ్నకు సమాధానం దొరక్కపోతే ఎక్కడికో చోటికి పారిపోవటమే. నా సరైన స్నేహితుడు గోపాలకృష్ణ. అతని దగ్గరకు వెళ్ళాను. నేను వూరినుంచి ఎపుడొచ్చానో అడిగి తెలుసుకున్నాడు. యాదృచ్ఛికంగా కానీయండి, మరోలా కానీయండి. ఒక్కొక్కసారి మనం ఎంత ప్రయత్నం చేసినా సంఘటనలు ఎదురు తిరుగుతాయి. ఇల్లు అన్నది ప్రత్యేకం నా దృష్టికి రావటం యిప్పట్లో నేను సహించలేను. ఆ పదాన్ని తప్పించుకోవటానికి నేను ప్రయత్నంచేస్తున్నా కానీ గోపాలుడే మొదలెట్టాడు- "వెంటిలేషన్ సరిగా తగలడదు. రాత్రుళ్ళంతా దొంగలుపడ్డట్టు ఎలుకల పరుగులు. వర్షాకాలమొస్తే పైనుంచి ఒకటే ధార. 'బాగు చేయించరా బాబూ' అని ఓనర్‌ని బ్రతిమాలితే 'ఉంటే వుండు లేదా పొమ్మనే సమాధానం. దరిద్రంగా చచ్చేలెట్రిన్, బాత్‌రూంలూ, ఇంటి ముసలమ్మ గొడవలూ. వొరేయ్! ఈ అద్దె కొంపల్లో వుండటమన్నది ఎంత నరకమో నీకు తెలీదు. వూరి గుడిసె అయినా స్వంత యింట్లో వున్న ఆనందం యిలా దొరకదురా నాయనా. ఈ యింట్లో మాత్రం ఖచ్చితంగా వుండలేను. కుదిరిన వెంటనే యిల్లు మారిపోతాను. ఇంతకంటె ఘోరమైనా సరే. వుద్యోగమే బదిలీ చేయించుకుంటాను."

స్వంత యిల్లు! నాకు విపరీతమైన చిరాకు, వికటంగా, విషాదంగా నవ్వాలనే కోర్కె వచ్చాయి. వీడు కూడా యింటి విషయంలో బాధపడుతున్నాడన్న తృప్తి. వాణ్ని ఓదార్చి, నన్ను సముదాయించుకోవాలన్న ఆలోచన. ప్రతి ఒక్కరికీ యిల్లు ఒక సమస్య కాబోలు. మరి సమాధాన మేమిటి? ప్రశ్నలోనే సమాధానం వుంటుందని ఎక్కడో విన్న గుర్తు. ముందర సమస్య నర్థం చేసుకోవాలి. గోపాలుడికి ఏవేవో మాటలు, నా స్వంతమన్నట్లుగా కాకపోయినా, అందరికీ యింటి విషయంలో వుండే కష్టాలు విడమర్చి చెప్పాను. చూస్తే మరొక యిల్లు చూడమనే చెప్పాను. మన కష్టం ఎదుటివాడు తీర్చకపోయినా, వింటేనే అదొక రకమైన తృప్తి. గోపాలకృష్ణ కూడా అప్పటికి సమాధానపడ్డాడు. ఇద్దరం కలిసి హోటల్‌కి బయలుదేరాం. కొద్దిసేపటికిగానీ సర్వరు కుర్రవాడు రాలేదు. వచ్చి నిలబడ్డాడు. రెండు టీ పట్టుకురమ్మని చెప్పాం. కొద్ది సేపటికి తీసుకొచ్చాడు. వాడి కళ్ళనిండా నీళ్లు. గ్లాసులు చేతికందించి, కళ్లు తుడుచుకున్నాడు.

"ఏమైంది?" వెంటనే అడిగాను నేను.

లోపలి వైపుకు చూసి చెప్పాడు— "గురవయ్యగారు పుల్లాబెట్టి కొట్టేరు" అని మాసినవాడి చొక్కా పైకి తీసి వాతలు చూపించాడు. మోకాళ్ళ మీది వాడి పుళ్లు యింకా అసహ్యకరంగా అలాగే వున్నాయి. వాడి మొహం కూడా నల్లగా, లావుగా చూడటానికేమిటోగ్గా వుంటుంది గానీ, ఎక్కువగా నవ్వుతూ కనిపించే, వచ్చీ రాని తెలుగులో మాట్లాడే ఆ కుర్రవాడంటే మాకు కొంచెం అభిమానంగా వుండేది.

"ఎందుకు" మళ్ళీ అడిగాను.

"ఇంటికెళ్ళటానికి పోనివ్వమనీ అడిగానూ, దానితో ఆయన కొట్టారు" లోనికి చూస్తూ.

గురవయ్యమీద విపరీతమైన కోపం వచ్చింది. పదిహేనేళ్ళు నిండని ఆ కుర్రవాడు బ్రతుకుతెరువు కోసం కేరళ నుంచీ వచ్చాడే. వాడు యింటికిపోయి తల్లిదండ్రుల్ని చూసుకోవటానికి యెందుకు వెళ్ళనివ్వడు?


కొత్తగా!

# వేడివేడి వడ్డనలకు ఇగ్లూ హాట్‌ప్యాక్, వండి నాలుగు గంటలైనాసరే ఎంతో కమ్మదనము



మళ్ళీ వేడిచేయడం అంటూ వుండదు :

ఇప్పుడు వంట త్వరగా చేసుకోండి. కూరలైనా, పులుసైనా, అన్నమయినా సరే, క్రొత్తగావచ్చే ఇగ్లూ హాట్‌ప్యాక్‌లో పెట్టి మూతపెట్టండి. ఎంత సేపైనాసరే, 4 గంటలదాకా అప్పటికప్పుడు వండినట్లు తాజాగా వేడిగా పొగలొస్తూ రుచిగా కమ్మగా వుంటాయి.

కాలము—ఇంధనము అదా :

ఇగ్లూ హాట్‌ప్యాక్ వాడితే తిరిగి వేడిచేసి వడ్డించే అవసరంలేదు. ఆ రోజులు పోయినాయి. ఎంతో తీరిక వుంటుంది. ఖర్చు తక్కువగా వంట అవుతుంది. సాధారణంగా తిరిగి వేడిచేస్తే ఆహారంలో సత్తువపోతుంది.

ఇగ్లూ హాట్‌ప్యాక్ సుప్రసిద్ధమైన జనరల్ స్టోర్సులలో కావలసిన సైజులో లభిస్తుంది. ఇవ్వాళే ఇగ్లూ హాట్‌ప్యాక్ ఇంటికి తీసుకు వెళ్ళండి. మీకన్నీ లాభాలే. ఇంకా ఎంతో తీరిక కూడా!

ఇదే నిదర్శనము !

ఈ ప్యాక్‌ను రెండు నెలలపాటు వుపయోగించి పరిశోధించి, మద్రాసులో పాకశాస్త్రమునకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాటరింగ్ టెక్నాలజీవారు చెప్పినది గమనించండి:

"ఇందులో వేడి నిల్వశక్తి చాలా బాగా వుంటుంది తాజాతనము ఎంతమాత్రము చెడదు... 8 గంటల తరువాత కూడా. రుచి ఏమీ తగ్గదు. ఇవి చాలా సమర్ధవంతమైనవి."

IGLOO hotpack

మెటోప్లాస్ట్‌వారి తయారీ

మెట్టూర్ బియర్డ్‌సెల్ లిమిటెడ్

OBM 4897 TG

డిస్ట్రిబ్యూటర్లు: కోస్తా ఆంధ్రప్రదేశ్: ఇండియన్ ట్రేడ్ కార్పరేషన్, విజయవాడ-1.
తెలంగాణా: M/s కృష్ణా ఏజన్సీస్, హైదరాబాదు-500 002.
కాంతిలాల్ ఫ్లాష్‌లైట్ కంపెనీ, కలకత్తా, ఇంకా దక్షిణ భారతదేశమంతటా దొరుకుతుంది

"ఇంటికెళ్ళటానికి డబ్బులున్నయ్యా"నేను.

"గురవయ్యాగారికాడే వున్నాయి. నాకు వచ్చే పైసలు మళ్ళి వెళ్ళటానికి యిస్తానని చెప్పి వుంచారు. ఇపుడు అడిగితే కొట్టారు." కోపంగా ఆ కుర్రవాడు.

"ఆ డబ్బే వస్తే వెళతావా?" నేను.

"ఎందుకూ వెళ్ళను?"

"అడిగి తీసుకొని యిమ్మంటావా?" నేను.

"అమ్మో! మళ్ళీ కొట్టటం చేస్తారు. వద్దూ లెండి!" కుర్రాడు.

గోపాలకృష్ణ అలాగే వింటున్నాడు. నాకూ ఏమిటోగా వుంది. ఈ చిక్కు విడి యీ కుర్రవాడు, హాయిగా యింటికి చేరితే బాగుండు కదా అని బాధ వేసింది. సహాయం చెయ్యటం కుదరదు. వద్దంటున్నాడు. గురవయ్యతో నాలాటివాడు పెట్టుకోవటం తగదు, అనవసరం. ఇంటికి వెళితే తిరిగి వస్తాడా యీ కుర్రవాడు? అదే అడిగాను.

"ఎందుకు వస్తాను? ఏమో మరి. మా నాన్న మళ్ళీ కొట్టితే ఇంకా యెక్కడికైనా వెళ్ళి వుంటాను. ఇక్కడ రాను," కుర్రవాడు లోపల్నుంచీ మనిషిరావటం చూసి లోపలకు వెళ్ళిపోయాడు. నాకు మనసులో దేవినట్లుగా వుంది. లోకమంటే తెలియకుండానే తల్లిదండ్రుల్ని వదిలి, బ్రతుకుతెరువుకోసం ఒక యిల్లు అనేది లేకుండా, ఎక్కడకుబడితే అక్కడకు మూట సర్దుకొని పోవటానికి సిద్ధపడే యీ కుర్రవాడు! ఏమిటిది, ఏమిటిది? ఏం కావాలి నీకు? ఎవరికి? ఎందుకు? రామయ్యగారి మేడా? గోపాలుడి అద్దెకొంపా? ఎగిరిపోయిన తాటాకులా? బ్రతుకులా? టీ గ్లాసు వణికింది. నోరు కాలింది. ఎంత ఆలోచించినా తట్టని సమాధానం మెదడులోకి దానంతటదే తోసుకువస్తున్నట్లుంది. సంఘం. మనిషి. డబ్బు. బ్రతుకుతెరువు. ఆశ. పోలిక. నిరాశ. తపన. అసహ్యం. ఛీఛీ. కొట్టుకుపో. చచ్చిపోతే? ఆనందంలో బాధ. బాధలో ఆనందం. కేరళలో ఏ పొలంలోనో పనిచేస్తుండే తండ్రి. లేదా త్రాగి పండుకొనే తండ్రి ఇల్లు ఏదంటే ఆకాశం వంక చూపి నవ్వే ఎగతాళీ Nothing is is in what is and also conversely.తడికెలస్థానే ప్రహరీగోడలు. మేడలస్థానే పునాదిరాళ్ళు. వర్షంలో సోఫా సెట్టు. వూబిలో వెంకట్రామయ్య. పాపం....అయ్యో. అదంతేనోయ్. నువ్వే గొప్పవాడివికావు. బాధపడిలాభంలేదు. కేరళకుర్రోడు. కేరళలో వెంకట్రామయ్య మేడ. వెంకట్రామయ్య మేడలో కేరళ కుర్రోడు. ఎవరికీ భయమనవసరం. నేనున్నా.నేనంటే సంఘం. సంఘమంటే మనమంతా—అనుకుంటే, తెలుసుకుంటే. గురవయ్య హోటల్లో వెంకట్రామయ్య కొడుకు.


"గోపాల్ ఇందాకట్నుంచీ యింటిని గురించి ఏకరువుపెట్టావ్. ఇపుడా కుర్రాడ్ని చూశాక నీకేమనిపిస్తోంది?" నేనడిగాను. 'ప్చ్' అని వూరుకున్నాడు. గోపాల్‌తో ఏదో చెప్పాలనిపిస్తోంది నాకు.

"ఎవరి బాధలు వాళ్ళవి. ప్రొద్దున్న కొత్తగా కట్టిన ఒక మేడ చూసి వచ్చిందగ్గర్నుంచీ యిల్లంటే ఏమిటని ఆలోచిస్తున్నా. మళ్ళీ నీవు కూడా నీ యింట్లో నీవు పడవలసివస్తున్న బాధలు చెప్పుకొచ్చావ్. కాని యిందులో ఫలానావాడికి మేడ వుంది, నాకు లేదే అని బాధపడటంలోకాని, నీ బాధలో కాని నిజమైన కారణం ఎంతవరకు వుందంటావ్?"

"ఏదో పాపం! ఏం చెప్పగలం." గోపాలకృష్ణ జాలిగా.

"ఇంటినిగురించి ఒక విషయం చెపుతున్నా దా. మానవుడు సంతృప్తిలేనివాడు. లేనిదాని కోసం ప్రాకులాడటం, లేనిది ఉన్నట్లుగా నటించటం చేస్తూనేవుంటాడు. ఎవరో యెందుకు? నా ఇల్లు బాగుండాలని కోరుకోవటం యితరుల్ని మెప్పించటానికేగానీ నాకోసం కాదు. ఎక్కడైనా ఎవడైనా యింతే. ఆఖరికి సర్దుబాటు ప్రయత్నం మనిషికి తప్పనిసరి. ఇంటిని గురించి సమస్య ప్రతి ఒక్కరికీ వుండి తీరేదే. కానీ ఆయిల్లే ఒక సమస్య కాకూడదు ఎన్నిచోట్ల ఎంతకాలం తిరిగినా మనం తిరిగిరాక తప్పనిచోటు యిల్లు. ఆ యింట్లో సుఖపడటానికి ప్రయత్నం చెయ్యాలిగానీ కష్టాలు కావాలని తెచ్చి పెట్టుకొంటే ఎలా?" నేను.

తరువాత నేను యింటికి చాలా హాయిగా త్వరగా వెళ్ళగలిగాను. □




"పెళ్ళాం పుట్టింటికెళితే మగవాడికి కావలసినంత రిలీఫ్—" ఈజీఛెయిర్‌లో కూర్చుని అనుకున్నాడు రాంబాబు....వాళ్ళ మామగారి దగ్గర్నుంచి లెటర్ వచ్చింది. "అమ్మాయిని పంపించండి....పది రోజులు ఉంచుకుని పంపిస్తాం—" అన్నదే దాని సారాంశం. ఎగిరి గంతేశాడు రాంబాబు. ప్రమోషన్ ఆర్డర్స్ చూసుకొన్నంత సంబరపడిపోయాడు.

మధ్యాహ్నం లంచ్‌కి యింటికి వెళ్ళివెళ్ళగానే లెటర్ చూపించి, "ఏమిటి నీ వుద్దేశ్యం?" అన్నట్టుగా భార్య ముఖంలోకి చూశాడు.

"నాకూ మా.అమ్మను చూడాలనుంది. రేపు జీతాలు రాగానే వెళతాను" అంది....

"వెళతానంటావ్. నీకేం? ఆ పది రోజులు నేనెంత అవస్థపడాలో....నీకు దూరంగా వుండటం మరీ కష్టం...." అన్నాడు రాంబాబు.

"అబ్బో! ఏం మాటలు....మీకేం హాయిగా కాలక్షేపం చేస్తారు" అన్నది.